నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 19 నవంబర్ 2024 | www.navatelangana.com

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-అల్లాదుర్గం

దేవాలయాలు ప్రశాంతతకి నిలయాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం ప్రజలలో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లయ్య, సీఐ రేణుక, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మహేష్ కుమార్‌గౌడ్‌ను సన్మానించిన పట్నం సుభాష్



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహలను రాష్ట్ర మాజీ టీసీ డైరెక్టర్ పట్నం సుభాష్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేలా కృషి చేస్తామన్నారు.

కొత్త పంతుళ్లకు జీతాల తిప్పలు



- డీటీఓ, ఎస్‌టీఓలో చేతివాటం
- ఎంప్లాయి ఐడీ, పెన్షన్ ఎకౌంట్ నెంబర్‌కు డబ్బుల డిమాండ్
- పైసలియ్యకపోతే పని కాదంటున్న వైనం
- ముక్కుపిండి డబ్బులు వసూళ్లు
- ఆఫీసుల చుట్టు తిరుగుతున్న కొత్త పంతుళ్లు

పంతులు ఉద్యోగం వచ్చే సరికి ఎగిరి గంతేసిన నూతన ఉపాధ్యాయులకు ఆదిలోనే చేదు అనుభవం ఎదురవుతోంది. ఉద్యోగంలో చేరిన పంతుళ్లు తమకు రావాల్సిన జీతం తీసుకునేందుకు కావాల్సిన ఎంప్లాయి ఐడీ, పెన్షన్ ఎకౌంట్ నెంబర్ల కోసం లంచం ఇవ్వాల్సి వస్తుంది. విద్యార్థుల్ని ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన కర్తవ్యాన్ని ఎంచుకున్న ఉపాధ్యాయుల నుంచే లంచం వసూలు చేస్తున్న వికృత చేష్టలు సాగుతున్నాయి. డీటీఓలో ఎంప్లాయి ఐడీ కోసం... ఎస్‌టీఓలో పెన్షన్ ఎకౌంట్ నెంబర్ కోసం వెయ్యి రెండు వేల వరకు లంచం తీసుకుంటున్న వైనం గుట్టుగా సాగుతోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అనేక ఏళ్ల తర్వాత విద్యా శాఖలో శాశీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేశారు. ఈ ఏడాది అక్టోబర్ 10న ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 11062 ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేశారు. స్కూల్ అసిస్టెంట్స్, సెకండరీ గ్రేడ్ టీచర్స్, లాంగ్వేజ్ పండిట్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కొత్తగా కొలువు తీరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా 571 ఉపాధ్యాయులు నియమించబడ్డారు. ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశముంది. అయితే కొత్త ఉపాధ్యాయులు పోస్టులు కేటాయించిన పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ ఉద్యోగం చేరిన ఆనందంలో ఉన్నా ఆదిలోపే హంసపాదు అన్నట్లు జీతాలు తీసుకునే విషయంలో మాత్రం చేదు అనుభవాన్ని రుచి చూస్తున్నారు.

తొలి జీతం తిప్పలు

రాష్ట్రంలో కొత్తగా రిక్రూట్‌మెంట్ అయిన ఉపాధ్యాయులకు మొదటి సారి జీతం తీసుకోవడానికి తిప్పలు తప్పట్లేదు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకమైన తర్వాత వాళ్లంతా జీతాలు తీసుకోవడానికి కొన్ని పార్మాలిటీస్ పూర్తి చేయాల్సి ఉంటది. ముఖ్యంగా ఎంప్లాయి ఐడీ, పెన్షన్ ఎకౌంట్ నెంబర్ తీసుకోవాలి. వాటి ప్రక్రియ పూర్తితే తప్ప జీతాలు పొందడం వీలుకాదు. అయితే డీటీఓ కార్యాలయంలో ఎంప్లాయి ఐడీ, ఎస్‌టీఓలో పెన్షన్ ఎకౌంట్ నెంబర్ తీసుకోవాల్సి ఉంటది. సంబంధిత పనుల నిమిత్తం ఉపాధ్యాయులు ఆయా ప్రాంతాల్లో డీటీఓ, ఎస్‌టీఓ కార్యాలయాల్లో అధికారుల్ని సంప్రదిస్తున్నారు. ఉపాధ్యాయులంతా ప్రభుత్వ ఉద్యోగులే అయినా వారికి ఇవ్వాల్సిన ఎంప్లాయి ఐడీ, పెన్షన్ అకౌంట్ నెంబర్ల విషయంలో జిల్లా ట్రెజరీ, సబ్ ట్రెజరీల్లో అనేక కొర్రీలు పెట్టి తిప్పుతున్నారు. ఎంప్లాయి ఐడీ ఇవ్వడం కోసం ఉపాధ్యాయుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎస్‌టీఓలో కొత్త ఉపాధ్యాయులకు పెన్షన్ ఎకౌంట్ నెంబర్లు ఇచ్చే అవకాశముంది. డబ్బులు ఎవ్వరిస్తురో వారికి మాత్రం పెన్షన్ ఎకౌంట్ నెంబర్లు ఇస్తున్న ఎస్‌టీఓ అధికారులు డబ్బులివ్వడానికి నిరాకరించిన వాళ్లను మాత్రం హైదరాబాద్‌కు వెళ్లండీ అని దబాయిస్తున్నారు. పెన్షన్ ఎకౌంట్ ప్రక్రియ మా దగ్గర జరగదని, హైదరాబాద్‌కు పోయి పని చేయించుకోండి అంటూ దాటవేస్తున్నారని పలువురు కొత్త ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. డబ్బులిస్తె ఇక్కడే ఎకౌంట్ ఇస్తున్న ఎస్‌టీఓ అధికారులు డబ్బులెందుకు ఇవ్వాలని ప్రశ్నించినోళ్లకు మాత్రం నో అని చెబుతున్నారు.

వెయ్యి నుంచి రూ.2 వేలు వసూళ్లు

కొత్త ఉపాధ్యాయులకు ప్రభుత్వం మొదటి నెల జీతాల్ని జమ చేసింది. వాటిని ఉపాధ్యాయుల పొందాలంటే ముందుగా వారికి సంబంధించిన ఎంప్లాయి ఐడీ, పెన్షన్ ఎకౌంట్ నెంబర్లు తీసుకోవాలి. ఆ తర్వాతనే డీటీఓ, ఎస్‌టీఓల ద్వారా ఉపాధ్యాయుల ఖాతాల్లో జీతాల డబ్బులు జమ అవుతాయి. కొత్తగా ఉద్యోగంలో చేరిన వాళ్లు కావడంతో వాళ్ల నుంచి ఎంప్లాయి ఐడీ, పెన్షన్ ఎకౌంట్ నెంబర్ ఇవ్వడం కోసం వెయ్యి నుంచి రెండు వేల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలుస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నియమించబడిన కొత్త ఉపాధ్యాయుల నుంచి డీటీఓ, ఎస్‌టీఓ అధికారులు ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పడంతో పాటు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన ఉపాధ్యాయుల్ని లంచం రూపంలో డబ్బులివ్వాలంటూ బెదిరించడం ఏమిటని పలువురు ఉపాధ్యాయులు పెదవి విరుస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇదే తీరుగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. ఏదైన యూనియన్ తరపున వెళ్లి అడిగితే పెన్షన్ ఎకౌంట్ పని ఎస్‌టీఓల చేయడం వీలు కాదని, హైదరాబాద్ కార్యాలయానికి వెళ్లాల్సి ఉండటని దాట వేత ధోరణిలో సమాధానం చెబుతున్నట్లు సమాచారం.

హైకోర్టు ట్రాన్స్‌కో స్టాండింగ్ కౌన్సెల్ న్యాయవాదిగా శ్రీధర్‌రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర హైకోర్టు ట్రాన్స్‌కో స్టాండింగ్ కౌన్సెల్ న్యాయవాదిగా జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్‌రెడ్డి సోదరుడు ఎస్.శ్రీధర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా చిరాకుపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు టపాకాయలు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం సబ్‌స్టేషన్ 3 పరిధిలో నేటి(మంగళవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రామ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి ఎన్రిచ్ ఏరియా ఓల్డ్ విలేజ్‌లో మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామికవేత్తలు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పత్తికి క్వింటాకు రూ.10వేల మద్దతు ధర కల్పించాలి

నవతెలంగాణ-మనూర్

రైతులు పండించిన పత్తికి క్వింటాకు రూ.10వేల మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరుతూ డీపీహెచ్‌పీఎస్ సంఘం ఆధ్వర్యంలో నాగలిగిద్ద తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీపీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.గణపతి మాట్లాడుతూ.. పత్తి కొనుగోలును వెంటనే ప్రారంభించాలని, తేమశాతం నిబంధనలు సడలించి రైతు వద్ద ఉన్న పంట మొత్తం కొనాలని కోరారు. మద్దతు ధరను రూ.7521 నుండి రూ.10 వేలకు పెంచాలన్నారు. కౌలు దార్లందరికీ గుర్తింపు కార్డులు అందలేదని, ఈ నేపథ్యంలో పంట విక్రయించుకోవడానికి వీలుగా వారందరికీ అధికారులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

సర్దార్ ఖురేషి మృతి పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-జహీరాబాద్

పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఖురేషి మృతి పార్టీకి తీరని లోటు అని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఖురేషి ఇంటికెళ్లి.. ఆయన కుమారుడు జమీల్ ఖురేషిని ఉజ్వల్‌రెడ్డి పరామర్శించారు. ఎల్లవేళలా పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, ఇమామ్ పటేల్, జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా బాలల న్యాయ మండలి సభ్యులుగా జి. వాసు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా బాలల న్యాయ మండలి సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన జి. వాసు సంగారెడ్డి జిల్లా జడ్జి జి.భవాని చంద్రను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బాలల న్యాయ మండలి సభ్యులు వాసు మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ బోర్డు (పిల్లల సంరక్షణ రక్షణ) చట్టంలో భాగంగా నేరారోపణ లేదా చట్టంతో నిర్బంధించబడిన పిల్లలను జువైనల్ జస్టిస్ బోర్డ్ ముందు ప్రవేశపెడతారన్నారు. ఈ చట్టం క్రిమినల్ కోడ్ ప్రొసీజర్ నిబంధనల ప్రకారం పిల్లలను సాధారణ క్రిమినల్ కోర్టుకు తీసుకెళ్లకూడదని తెలిపారు. బాలల న్యాయమండలి ద్వారా పిల్లలకు సంబంధించిన కేసులను సత్వర పరిష్కారానికి జువైనల్ జస్టిస్ బోర్డ్ దోహదపడుతుందని తెలిపారు. బాలల కోసం పనిచేసే ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి పని చేయాల్సి ఉటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతం గా ప్రవర్తించినప్పుడే బాలలకు న్యాయం చేయగలుగుతామన్నారు. ఎవరైతే నేరారోపణ గురైన పిల్లలకు ప్రత్యేక పునరావాసం కల్పించాలని, వారికి ప్రత్యేక శిక్షణను ఇవ్వా ల్సి ఉంటుందన్నారు. వివిధ కారణాలవల్ల కొంతమంది తల్లిదండ్రులు తమకు పుట్టిన పిల్లలు పోషణ భారమై వదిలివేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి పిల్లలకు ప్రభుత్వం తరఫున శిశు గృహ హెూమ్ ఏర్పాటు చేసుకోవ డం జరిగిందన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల విష యంలో పోలీస్ సిబ్బంది కానీ, న్యాయవాదులు కానీ ప్రభు త్వ ఉద్యోగులైన వారు కూడా మానవ సంబంధాలను దృష్టి లో పెట్టుకుని మానవతా దృక్పథంతో నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. బాలలకు సరైన పునరా వసం కల్పించిన ట్లయితే నేరాల వైపు వెళ్లే ప్రమాదం ఉంద''న్నారు. కావున్న అటువంటి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు.

జాతీయ క్రీడాకు ఎంపికైన జోయల్ శ్యామ్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయి క్రీడలకు జోయల్ శ్యామ్ ఎంపిక కావడం సంతోషకరమని పిఈటి శివరంజని అన్నారు. సోమవారం జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్వేల్ గీతాంజలి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జోయల్ శ్యామ్ జాతీయ స్థాయి క్రీడకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇటీవల నాగోల్ లో జరిగిన సెపక్ తక్రా అండర్ 19 టోర్నమెంట్లో అత్యున్నత ప్రదర్శన ప్రదర్శించి జాతీయస్థాయిలోఎంపిక కావడం జరిగిందన్నారు. జోయల్ శ్యామ్ సెపక్ తక్రా జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో రాణించి దేశానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో పలు ఆస్పత్రులు సీజ్



నవతెలంగాణ-సిద్దిపేట

హాస్పిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆరోగ్య సేవలకు సంబంధించిన వివరాలను హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో పొందుపరచకుండా, ప్రైస్ లిస్ట్ డిస్ప్లే పరచకుండా, కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా, రెన్యువల్స్ చేసుకోకుండా నిర్వహిస్తున్న పలు ఆస్పత్రులు సీజ్ చేసినట్లు డాక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. పల్వన్ కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్లు ఆనంద్, శ్రీనివాస్, శ్రీకళ, అరుణ్ కుమార్‌లు సోమవారం జిల్లాలోని పలు ప్రవేట్ ఆసుపత్రులను తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ 2010 అనుసరించి ప్రభుత్వ ఆదేశాలను సక్రమంగా నిర్వహించకుండా, ఆసుపత్రుల సేవల సమాచారాన్ని నిరామయ, భజరంగ్ పాలి క్లినిక్, గురు సాయి కంటి హాస్పిటల్, ఇతర ఆస్పత్రి వారు పాటించకపోవడంతో వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిస్మెంట్ యాక్ట్ 2010 అనుసరించి ఆసుపత్రుల యజమాన్యం హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేకుండా లేదా రెన్యువల్సు సమయంలోపల చేసుకోకుండా నిర్వహిస్తున్న పేషంటు సమాచారాన్ని కేస్ షీట్‌లో పూర్తి వివరాలు నింపకుండా, రికార్డులను, సక్రమంగా అప్డేట్ చేసుకోకుండా, ఆస్పత్రి పేరు మార్చిన, డాక్టర్ పేరు మార్చినా జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి తెలుపకుండా, డిఆర్ఏ ద్వారా అనుమతి పొందకుండా ఆసుపత్రి యజమాన్యము నడిపినట్లయవతే వారిని శిక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవినీతి అక్రమాలు

- ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్
- రూ.3,92,516 లను రికవరీ చేయాలి
- అడిషనల్ డీఆర్డీఓ రంగాచారి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో పలు అక్రమాలు వెలుగు చూశాయి. ఉపాధి హామీ పథకంలో పెద్ద శంకరంపేట మండలంలో అవినీతికి పాల్పడిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెన్షన్ చేసినట్లు అడిషనల్ డిఆర్‌డిఓ రంగాచారి తెలిపారు. పేట మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 5,48,71,000ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 20067 పనులు ఉన్నాయన్నారు. బద్దారం చీలపల్లి గొట్టిముక్కుల గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి జరగడంతో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రవీణ్ శివయ్య వెంకటేశంలను సస్పెన్షన్ చేసినట్లు ఆయన వివరించారు. పేట మండలం మొత్తంలో రూ.3,90,516లను రికవరీ చేయనునట్లు ఆయన వివరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్‌లకు రూ.63,600లు జరిమానా విధించినట్లు, ఈ జరిమానా తక్షణమే చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పథకంలోని పనులలో జరిగిన అవినీతి అక్రమాలను సామాజిక తనిఖీ బృందం ప్రజా దర్బారులో వెల్లడించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిఓ శ్రీహరి హెచ్ ఆర్ రాజేందర్ రెడ్డి, పిసి జ్యోతి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, ఏపీవో నవాజుద్దీన్, మండల పరిధిలోని టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ వ్యాపారుల ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-జోగిపేట

డైలీ ఫైనాన్స్ వ్యాపారుల ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై-2 మొగులయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన సరూప్ నర్సింలు(48) స్థానికంగా కొన్నేండ్లుగా కిరాణా దుకాణం నడుపుతున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ మధ్యకాలంలో అప్పులు ఎక్కువ కావడంతో డైలీ ఫైనాన్స్ వ్యాపారులు ప్రతిరోజు ఫోన్లు చేసి డబ్బులు కోసం వేధించసాగారు. అప్పులు తీర్చే మార్గం తెలియక.. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లిన అతను అన్నాసాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకు న్నాడు. ఇంట్లో నుంచి బయ టకు వెళ్లిన వ్యక్తి రాత్రంతా ఇంటికి రాకపో వడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం అన్న సాగర్ చెరువులో మృతదేహం నీటిపై తేల డంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

108లో మతిస్థిమితం లేని మహిళా ప్రసవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మతిస్థిమితం లేని ఓ మహిళ 108లో ప్రసవం అయి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటన పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో సోమవారం సాయంత్రం జరిగింది. 108 టెక్నీషియన్ ఏవి రెడ్డి, పైలెట్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్తంగి డిఎస్ కాలనీలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని ఓ మహిళ నగ్నంగా పురిటి నొప్పులతో కింద పడి దొర్లుతూ ఉండగా కాలనీకి చెందిన మహిళలు చూసి 108కి సమాచారం ఇచ్చారు. స్థానిక మహిళలే ఆమెకు నైటీ వేశారు. సమాచారం అందు కున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు కేవీరెడ్డి తెలిపారు.

'కింగ్స్ ఫ్యామిలీ దాబా' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కింగ్స్ ఫ్యామిలీ దాబాలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని.. వెంటనే సదరు దాబా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ హాఫ్ లేబర్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణం, మండలం పరిధిలో గల కింగ్స్ రెస్టారెంట్ దాబాలో దాదాపు 350 మంది కార్మికులు పనిచేస్తు న్నారన్నారు. ఆ కార్మికులకు కనీస వేతనాలు లేక ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేక అనేక మంది ఇబ్బంది పడుతున్నా. యాజమాన్యం మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు.వేతనాలు పెంచాలని అడిగుతే కార్మికులపై బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. ఒక్కొక్క రూమ్‌లో 20 నుంచి 30 మందిని పెట్టి బంధిస్తున్నారన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ రెస్టారెంట్ దాబా యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ గౌడ్, విట్టల్‌రాజు, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులేక విద్యార్థులకు ఇబ్బందులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్-బీదర్ ప్రధాన రోడ్డు గుండా గంగ్వార్, మిర్జాపూర్(బి) రాకపోకలు సాగించే.. ప్రజలు, విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం నిత్యం గంటల తరబడి నిలబ డాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. మెటల్‌కుంట, న్యామతబాద్, మామిడ్గి, మిర్జాపూర్(బి), ఖలీల్‌పూర్ పలు గ్రామాల ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అవసరా లకు అనుగుణంగా బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు.

బాలల రక్షణ, సంరక్షణ చట్టాలపై అవగాహన

ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ సంప్రదించాలి
1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

సిద్దిపేట జిల్లా అక్బర్ పెట్- భూంపల్లి మండల పరిధిలోని జంగపల్లి హై స్కూల్లో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం బాలల రక్షణ సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హెల్ప్ లైన్, 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ గుడ్ టచ్ ,అండ్ బ్యాడ్ టచ్ ,సెల్ఫ్ అవేర్నెస్ , బాల కార్మికులు కనబడిన హెల్ప్ లైన్ కి కాల్ చేయాలని అలాగే చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించామన్నారు. జీరో నుంచి 18 ఏండ్లు బాల బాలికల రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పని చేస్తుందన్నారు. అనాధ పిల్లలు ,స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా ముందుగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించామన్నారు. పిల్లలను అవసరం లేని వారు చట్టపరంగా దత్తత ఇవ్వాలని, పిలల్లు అవసరం ఉన్నవాళ్లు ఆన్లైన్ ద్వారా చట్టపరంగా దత్తత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. సోమవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. వాహనదారుడు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మందికి, రూ.25 వేల జరిమానా విధించిందిచమన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహించమన్నారు. 33, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్ధారణ చేశామన్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 33 మందికి రూ.25 వేల జరిమాన విధించారన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారుస.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదన పు కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటుగా డీఆర్ఓలకు విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించబోం



నవతెలంగాణ-వట్‌పల్లి

అటవీ ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టినా ఉపేక్షించేది లేదని అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్ హెచ్చరించారు. మండల పరిధిలోని దుద్యాల గ్రామ శివారులో గల 85 సర్వే నెంబర్‌లో గల ఉన్న అటవీ ప్రాంతాన్ని బీట్ ఆఫీసర్ దేవిలాల్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం వట్‌పల్లి నుంచి రేగోడు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు మల్‌రెడ్డి బాయ్ మూల మలుపు నుంచి మేడికుంద మంచిరాల తాండకు వెళ్లే రోడ్డు నుండి ఫారెస్ట్‌లో నిర్మిస్తున్న షెడ్డు వద్దకు రోడ్డు వేసేందుకు వేసిన పైపులను ఫారెస్ట్ అధికారులు తొలగించారు. ఫారెస్ట్‌లో నిర్మిస్తున్న నిర్మాణాలను కూడా తొలగించాలని లేనియెడల తామే తొలగిస్తామని నిర్వాహకులకు సమాచారం ఇచ్చారు.



పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండల పరిధిలోని పైడిపల్లి గ్రామ శివారులో గల లక్ష్మీ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు.. ఈ కార్యక్రమంలో గుండే రావు పాటిల్, లక్ష్మీ మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు..



మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన రామ్మోహన్ తల్లి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, మాజీ ఆత్మ చైర్మెన్ దిలీప్ కుమార్, మాజీ మండధ్యక్షులు నారాయణరావు, సుధాకర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పరామర్శ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఎర్రబొగడ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్వామీదాస్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండుపాటిల్ మాజీసర్పంచ్, పండరిరెడ్డి మాజీ ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు..



కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించడమే తమ ప్రథమ లక్ష్యమని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. న్యాల్కల్ మండలంలోని ముంగి గ్రామానికి చెందిన మాణిక్ రెడ్డి కుమార్తె సారీ వేడుకలో తన్వీర్ పాల్గొని.. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, నీలం రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజీ సందీప్, పర్వేస్ గోవర్ధన్ రెడ్డి, నవీద్, ముదస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

నేడు పటాన్‌చెరు పట్టణంలో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు పట్టణ ఏఈ జగదీశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ పటాన్‌చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కె.వి టౌన్ ఫీడర్ మెయింటెనెన్స్, కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, చెట్లు తొలగించడం వంటి మరమ్మతులు ఉన్నందున శాంతినగర్ ఫీడర్ పరిధిలో శ్రీనగర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, శాంతి నగర్ కాలనీలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు 33/11కేవి పటాన్ చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచివచ్చే విద్యుత్తు(04:00 గంటలు) విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సిద్ధి వినాయక ఆలయానికి సందర్శకుల తాకిడి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో గల స్వయంభు శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని సోమవారం సంకష్ట చతుర్థి పర్వదినం సందర్భంగా సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకు న్నారు. శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం వేద పండితులు మోహన్ జోషి, ప్రకాష్ జోషి తదితరులు గణనాథునికి చందనం, వివిధ రకాల పుష్పాలు, పచ్చని గరుక, తదితరాలతోఅలంకరించి తెల్లవారు జామునె ప్రత్యేక అర్చనలు చేపట్టారు. స్థానిక భక్తులతో పాటు జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, బీదర్ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. వందల సంఖ్యలో పలువురు భక్తులు పాదయాత్రగా వచ్చి దర్శించుకున్నారు. భక్తుల దర్శనార్థం కోసం ఉచిత, లఘు, ప్రత్యేక, శీఘ్ర దర్శనాలను ఏర్పాటు చేశారు. భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. ఉదయం చలి తీవ్రత అధికంగా ఉండడంతో భక్తుల రద్దీ తగ్గింది.

ప్రజల పక్షాన ఉండి.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి



నవతెలంగాణ-మునిపల్లి

ప్రజలతో మమేకమై.. ప్రజల పక్షాన ఉంటూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని మునిపల్లి బీఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయి కుమార్‌తో కలిసి పలువురు మునిపల్లి నాయకులు నాయకులు సోమవారం రోజున హరీశ్‌రావును ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని హామీలు నెరవేర్చే వరకు ప్రజలతో మమేకమై ప్రజల పక్షాన నిలదీయాలన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500, వికలాంగులకు 6000 పింఛన్, ఇలాంటి ఎన్నో హామీలను నెరవేర్చకుండా ప్రజా పాలన పేరిట ఏడాది సంబరాలు చేసుకోవడం శోచనీయమన్నారు. ఇలాంటి కాంగ్రెస్ వేయపల్యాలను ఎండగడుతూ ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ నిలదీయాలని పార్టీ కార్యకర్తలకు నాయకులతో అన్నారు. ఆయనను కలిసిన వారిలో తాటిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ అంజన్న, తాటిపల్లి కంటెస్టెడ్ సర్పంచ్, బక్క రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేశం, ఏ.నరసింహారెడ్డి, చిన్న కృష్ణ, పెద్ద నరసింహారెడ్డి, పెద్ద కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,కే రాజు రెడ్డి, సికిందర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, చిన శ్రీనివాస్ రెడ్డి,పాల్గొన్నారు.

పొగాకు రహిత యువతగా మార్చుదాం

- ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి
- విష్ణువర్ధన్ రెడ్డి పొగాకు జిల్లా నియంత్రణ విభాగము సూపర్ వైజర్



నవతెలంగాణ-అమీన్‌పూర్

పొగాకు వాడకాన్ని అరికట్టి.. యువతను 'పొగాకు రహిత యువతగా' మార్చుదామని పొగాకు జిల్లా నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీలోని రాఘవేంద్రనగర్ కాలనీ, మల్లారెడ్డినగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో పొగాకు నియంత్రణపై సోమవారం ర్యాలీ న్నిర్వహించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు. బీరంగూడ కమాన్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో, మార్కెట్‌లో పొగాకు వాడకం ద్వారా కలిగే దుష్పరిమాణాల గురించి అవగాహన కల్పించారు. పలు విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ముఖ్యంగా యువత పొగాకు వాడకానికి బానిస అయిందన్నారు.ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం 60 రోజులపాటు 'టోబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0' ను ప్రారంభిందన్నారు. ఇందులో భాగంగా యువతను పొగాకు వాడకానికి దూరంగా ఉంచడం, పొగాకు రహిత గ్రామాలగా తీర్చిదిద్దడం, పొగాకు రహిత విద్య సంస్థలు తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నేటి యువత బీడీ, సిగరెట్, జరదా, గుట్కా పాన్ మసాలాలు సేవించి చిన్న వయసులోనే వివిధ రకాల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. బహిరంగ ప్రదేశంలో పొగాకు తాగినప్పుడు పక్కన పొగ పీల్చిన ఇతరులు కూడా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా మానవ శరీరం నికోటి న్‌కు అలవాటు పడిన తర్వాత అదే వ్యసనంగా మారుతోందన్నారు. ముఖ్యంగా టెలిమానస్ 14416 ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎన్సీడి క్లీనింగ్‌లో, బిపి, షుగర్, క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక పరీక్ష నిర్వహించి వాళ్లకు పలు సూచనలు అందజేస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. పొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశంలో సేవిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి పొగాకు రహిత గ్రామాలకు తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ నిరుపేద విద్యార్థులకు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు సొంత నిధులతో ఉచిత ఆటో రవాణా సౌకర్యాన్ని కల్పించి.. స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుల కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు తనసొంత నిధులతో ఈ రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులోనూ రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తానన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి మల్లేష్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ లు కంచర్ల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించిన కాటా దంపతులు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్‌పల్లి మాజీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్‌రెడ్డి భుజానికి శస్త్ర చికిత్స కావడంతో విశ్రాంతి తీసుకుంటున్నాడు. పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు సోమవారం ప్రత్యేకంగా శ్రీకాంత్ రెడ్డి స్వగృహంలో ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు, నరేందర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి జిన్నారం ఉమ్మడి మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన జహీరాబాద్ వాసులు



నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి సమక్షంలో ఆయన్ను జహీరాబాద్‌కు చెందిన పలువురు గజమాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, జహీరాబాద్ మండల అధ్యక్షులు పి.నర్సింహరెడ్డి, సీడీసీ చైర్మెన్ మహమ్మద్ ముబీన్, మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, అశోక్ కుమార్, నాగిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, అత్తర్‌గోరి, ఇమామ్ పటేల్ పాల్గొన్నారు.

ఆలయ దుకాణ సముదాయ ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని 24వ వార్డులో గల బంగారు మైసమ్మ మందిర దుకాణ సమ్ముదాయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ చైర్మెన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, నాయకులు ఖలీంపటేల్, మంజీర రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఆలయ కమిటీ సభ్యులు మనోహర్, అంబటి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాల్‌కల్‌లో ఉపాధి హామీపై ప్రజా దర్బార్

నవతెలంగాణ-న్యాల్‌కల్

జాతీయ ఉపాధి హామీ చట్టం 15వ విడత మండల స్థాయి సామాజిక తనిఖీలో భాగంగా న్యాల్కల్ నేడు(మంగళవారం) ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. 2023/ 24 సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామీ పనుల నిర్వహణపై ఈనెల 6 నుంచి 18 వరకు మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన తుది నివేదికలను మండల స్థాయి ప్రజా దర్బార్ వేదికలో వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ప్రజావేదిక మండల సభకు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలుహాజరవ్వాలని కోరారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది, గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేలమంది చదువుకుంటున్నారన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండేండ్లుగా రూ.175 కోట్లు చెల్లించకపోవడంతో.. దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 నెలలు చెల్లించలేదని.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిలులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల నష్టపోతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టే పరిస్థితిలో లేమని చెబుతున్నారన్నారు. ఈ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లిం చాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.175 కోట్లను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సాయి పాల్గొన్నారు.

బాలికల సంక్షేమానికి ఆర్థిక సాయం హర్షణీయం



నవతెలంగాణ-సదాశివపేట

బాలికల సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం గర్వించదగ్గ విషయమని సంగారెడ్డి జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రిన్స్ పైప్స్ కంపెనీ, సత్వా కన్సల్టెన్సీ వారి సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిజాంపూర్, కోనాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్స్ పైప్స్ కంపెనీ ప్లాంట్ హెడ్ రాజశేఖర్, మహిత మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్స్ పైప్స్ రాజశేఖర్ మాట్లాడుతూ.. మహితా సంస్థ సదాశివపేట మండలంలో చాలా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెన్త్ క్లాస్ చదువుతున్న పేద అమ్మాయిలకు రూ.10వేల స్కాలర్షిప్స్‌ను మహిత సంస్థ ద్వారా ఇచ్చినట్టు గుర్తు చేశారు. అదే విధంగా సదాశివపేట మండలంలోని ఏడు గ్రామాలకు సంబంధించిన పిల్లలకు ఎడ్యుకేషన్ కిట్స్ బ్యాగ్స్, బుక్స్, పేన్స్ , స్కెచ్ పెన్స్ వంటి మెటీరియల్ ఇవ్వడం మరియు టాయిలెట్స్ నిర్మించడం చాలా సంతోషమని డీఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మహితా సంస్థ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. మహిళల మరియు పిల్లల పట్ల తాము అనేక కార్యక్రమాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా చాలా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కారక్రమంలో హెడ్ మాస్టర్ రాజశ్రీ, ప్రాజెక్టు కో ఆర్డినట్వర్ రవి, మొబిలిజర్ స్వప్న రాజు పాల్గొన్నారు.

భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

తన భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు ఓ వ్యక్తి వినతిపత్రం అందజేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఝరాసంఘం మండలంలోని కుప్పనగర్ గ్రామంలో గల సర్వే నంబర్ 99లో ఉన్న తన భూమిలో పంటను ఉల్లిగడ్డ మాన్నయ్య అనే వ్యక్తి నాశనం చేసి.. కడీలు పాతి కబ్జా చేశాడని చల్లా రాజిరెడ్డి ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై ఝరాసంఘం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైని కలిసి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించినా.. ఎస్ఐ ఫిర్యాదును అంగీకరించలేదని రాజిరెడ్డి తెలిపాడు. ఉల్లిగడ్డ మానయ్య బాగా డబ్బున్న పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. కాబట్టి ఆ ఎస్సై వారికే అనుకూలంగా మాట్లాడుతూ తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ భూమిని రక్షించి ఉల్లిగడ్డ మాన్నయ్యను, ఝరాసంగం ఎస్సైపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని భూమి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

శనగ విత్తనాల చిరు సంచులు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో గల రైతు వేదికలో ఏరువాక కేంద్రం-సంగుపేట్ శాస్త్రవేత్తలు రైతులకు యాసంగి శనగ పంటకు చిరు సంచుల విత్తనాల ప్యాకెట్లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం -సంగుపేట్ శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ రైతులకు శనగ పంట యాజమాన్య పద్ధతులు, దిగుబడి గురించి వివరించారు. ఈ చిరు సంచుల ప్రయోగాల వల్ల నూతన రకాల లక్షణాలు , పంటలో తెగుళ్ళను తట్టుకునే గుణం ఎంత వరకు ఉంటుందనే విషయాల గురించి రైతులకు చెప్పారు. అనంతరం రంజోల్ గ్రామంలోని వ్యవసాయ పంటలను పరిశీలించారు. ముఖ్యంగా అయిల్ పామ్ పంటలో కొమ్ము పురుగు యాజమాన్యం అలాగే నివారణ చర్యలలో భాగంగా బకెట్ ట్రాప్ ఎర అమర్చడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత మామిడిలో గూడు కట్టు పురుగు నివారణ చర్యలు అలాగే నీటి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, ఏరువాక కేంద్రం శ్రీకాంత్, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ చేశారు. ఈ మేరకు సోమవారం బొల్లారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మేనేజర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో మెమోరండం అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నాలుగైదేండ్ల నుంచి పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నేటికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడంతో.. వైద్య ఖర్చులకు కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు.ఈఎస్ఐ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, ముత్యాలు, ఎల్. సుజాత, బి.సుజాత, రాజేశ్వరి, లక్ష్మీ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనుల్లో నాణ్యత పెంచాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనుల్లో నాణ్యత పెంచాలని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు. బీసీ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను కాలనీ వాసులతో కలిసి ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీ కాలనీలో త్వరతగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని.. అలాగే పనులు కూడా నాణ్యంగా నిర్వహించాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

మంజీర నీటి పైపులైన్ లీకేజీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీల్లో మంజీరా నీరు లేక స్థానిక ప్రజలు నానా అవస్థలు పడు తుంటే మరో వైపు మంజీరా పైపులైన్ లీకేజీ కారణంగా నీరు గత ఐదు రోజుల నుండి వృథాగా పోతున్నది. హనుమాన్ మందిరం నుంచి జెనెక్స్ పరిశ్రమకు వెళ్ళే రహదారి పక్కన లీకేజీ అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీని అరికట్టి ప్రజలకు మంచి నీటిని అందించాలని స్థానికులు కోరుతున్నారు.

లోకమంతన్ తపస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం లోకమంతన్ పోస్టర్‌ను తపస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ లోకమంతన్ కార్యక్రమం శిల్పారామంలో నవంబర్ 21 నుంచి 24 వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుందన్నారు. భారతదేశం సంప్రదాయాలు, సంస్కృతి, పద్ధతులు అలాగే వారసత్వ పునరుజ్జీవనాన్ని చూడాలనుకునే ప్రతి భారతీయుడు ఈ అద్భుతమైన వేడుకకు హాజరు కావాలన్నారు. భారతదేశ నాగరికత వారసత్వపరంపర ప్రస్తుత భవిష్యత్తు తరాలకు అందించడానికి ఉద్దేశించిన కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, దేవానంద్, తపస్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ వినోద్, తపస్ మండల అధ్యక్షులు వెంకటేష్, శారద, శంకర్, మంజులత, లతీఫా, రమేష్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సమగ్ర సమాచారాన్ని పక్కాగా సేకరించాలి



నవతెలంగాణ-మెదక

ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని పక్కాగా సేకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. సోమవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో తమ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫైజాబాద్ చెరువులో వదిలిన మత్స్య సహకార సంఘం



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామ చెరువులో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు ఫీల్డ్ ఆఫీసర్ భరత్ చెరువు 34,500 చేప పిల్లలను వదిలారు. అనంతరం ముదిరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం చేప పిల్లలను అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జనార్ధన్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పుట్టి కిష్టయ్య మత్స్య సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- ఎంఈఓ విటల్



నవతెలంగాణ-చిలిపిచేడ్

విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ విటల్ అన్నారు. మండల పరిధి లోని చిట్కుల్ కేజీబీవీ ఉన్నత పాఠశాలలను సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీబీవీ వంటశాలను పరిశీలించానని తెలిపారు. 6 వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఏ, బి ,సి గ్రూపులుగా చేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల మార్కులను పరిశీలించి అభ్యాస పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నివాస పూరి గుడిసె దగ్ధం

- రూ.50 వేల నగదు అగ్నికి ఆహుతి



నవతెలంగాణ-వెల్దుర్తి

విద్యుత్ షాక్ సర్క్యుడుతో నివాస పూరిగుడిసె దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని చెర్రపల్లి గ్రామపం చాయతీలో చర్లపల్లి తాండలో సోమవారం చోటుచేసుకుంది. తహసీల్దా ర్ కృష్ణ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చర్లపల్లి తండాకు చెందిన కేతావత్తు గోపాల్ నివాస పూరిగుడిసె ఉదయం చాయ్ తాగిన అనంతరం ఆరుబయట మాట్లాడుతుండగా అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్ జరిగి పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.పెట్టెలో ఉన్న రూ.20 వేల నగదు, సేవాలాల్ మహారాజు దేవాలయం వార్షికోత్సవం కోసం తీసుకువచ్చిన రూ.30 వేల విలువగల పూజ సామాగ్రి, బియ్యం, బట్టలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. పంచనామ నిర్వహించి నివేదికలను పై అధికారులకు పంపిస్తామన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకి పక్క గృహ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని మాజీ సర్పంచి అశోక్ రెడ్డి కోరారు. వీధిన పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితుల కు కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ సర్పంచ్ చెప్యాల నరసింహారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. చల్మెడ గ్రామానికి చెందిన కడబోయిన శామవ్వకు రూ.60 వేలు, రాగుల పరుశురాంలుకు రూ.40 వేలు, రావుల బాబయ్యకు రూ.60 వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, వార్డ్ నెంబర్లు కోతి రాములు, బొమ్మెనా శ్రీను, తిరుమలస్వామి గుడి నెంబర్లు బాజా రమేష్, తుమ్మల రమేష్, కాకి రాజయ్య, బొమ్మెనా మల్లేషం, ఆకుల తిరుమలయ్య, కడబోయిన కొమురయ్య, రాగుల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శివ్వాయిల సిద్దయ్య అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

- మెదక్ మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేళి ఘనపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన శివ్వాయిల సిద్దయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. స్పందించిన మెదక్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి రూ5,000లు ఆర్థిక సహాయం గ్రామ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రాధా కిషన్ యాదవ్, నాయకులు సతీష్ రావు, రంజిత్ యాదవ్, కృష్ణా గౌడ్, గొల్ల సిద్దిరాములు, నవీన్, కందారం రాజు, రమేష్ గౌడ్, రాకేష్ యాదవ్, యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, గంపల కిషన్, దప్పు వెంకట్, శివ్వాయిల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బైండ్ల జశ్వంత్ (19) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి సమయంలో ఇదే గ్రామానికి చెందిన స్నేహితుడు ఉమామహేశ్వర్‌తో కలసి ద్విచక్ర వాహనంపై పాపన్నపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా యూసుఫ్ పేట గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి 108కు ఫోన్ చేశారు. చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరగానే అర్ధరాత్రి సమయంలో జశ్వంత్ మృతి చెందాడు. ఉమామహేశ్వర్‌ను మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు. మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

వేగంగా సాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మండలంలో సవ్యంగా, వేగంగా జరుగుతుందని స్థానిక ఎంపిడిఓ ఏ. ఆనంద్ తెలిపారు. సర్వేలో 39 మంది ఎన్యుమరేటర్‌లు, 4 సూపర్వైజర్‌లు మండల పరిధి కుటుంబాల నుంచి వివరాలు సేకరిస్తుండగా, నలుగురు ఎన్యుమరేటర్‌లు, 1 సూపర్వైజర్‌లను రిజర్వ్‌గా ఉంచామన్నారు. మండల వ్యాప్తంగా సోమవారం వరకు 71 శాతం సర్వే పూర్తి చేశామని, ప్రజల నుంచి వివరాలు సేకరించడంలో ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. త్వరలోనే సర్వే వంద శాతం పూర్తి చేస్తామని, సర్వే లో పాల్గొంటున్న సిబ్బంది, వివరాలు వెల్లడిస్తున్న మండల ప్రజలకు ఎంపిడిఓ ఆనంద్ అభినందించారు.

జూనియర్ కళాశాల మంజూరి అయ్యేనా?

- విద్యాపరంగా మండలం వెనుకంజ
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- పట్టించుకోవాలని మండల ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ఒక జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇప్పటికీ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ లేకపోవడం చాలా బాధాకరమని మండల ప్రజలు వాపోతున్నారు. మండలాల పునర్విభజనలో భాగంగా నిజాంపేట మండలం నూతనంగా ఏర్పడినందున ఇప్పటికీ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం. ఎలాంటి సౌకర్యాలు లేవని మండల ప్రజలు పేర్కొన్నారు. అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం వల్లనే జూనియర్ కాలేజీ మంజూరు కావడం లేదని పలువురు వాపోయారు. విద్యాపరంగా నిజాంపేట చాలా వెనుకబడి ఉందని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేక యువతీ, యువకులు పదవ తరగతి వరకు చదువుకొని మధ్యలో మానేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా మండలాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడమేమిటని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరి చేసినట్లయితే యువతీ యువకులు పై చదువులు చదువుకొనే అవకాశాలు ఉన్నాయి. ఉన్నత చదువులు చదివి విద్యార్థులు వారి జీవితాలను బాగు చేసుకొని వారి కుటుంబాలను పోషించుకుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి వెంటనే నిజాంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేయాలి



విద్యారంగంలో నిజాంపేట మండలం చాలా వెనుకబడి ఉన్నది. ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేక మండలంలోని గ్రామాల విద్యార్థులు పై చదువులు చదవలేక ప్రైవేటు కాలేజీలలో ఫీజులు కట్టలేక చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారు. మండల కేంద్రంలో గురుకుల హాస్టల్, కస్తూర్బా హాస్టల్, మోడల్ స్కూలు, లేక మండలంలో విద్యార్థులు చాలా నష్టపోతున్నారు .మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి వెంటనే మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయాలి

రామావత్ కిషన్, బచ్చు రాజు పల్లి, నివాసి

బోనస్‌తో పాటు ధాన్యం చెల్లింపులు షురూ

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



నవతెలంగాణ-కౌడిపల్లి

జిల్లాలో అత్యంత వేగంగా కొనుగోలు ప్రక్రియ రైస్ మిల్స్, ధాన్యం దిగుమతి, సమగ్ర కుటుంబ సర్వే, దాన్యంకొనుగోలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 490 కొనుగోలు కేంద్రాలకుగాను ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో సన్న వడ్లకు1,280 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుగాను శంకరంపేట ఆర్ మండలం గవ్వ ల పల్లి గ్రామం, శివంపేట మండలం, తిమ్మాపూర్ గ్రామం, తూప్రాన్ పరిధిలో గుండ్రెడ్డి పల్లి గ్రామాలకు సన్న వడ్లకు రూ.6,40 లక్షల బోనస్ మంజూరు అయిందన్నారు. ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకి అతి తక్కువ కాలంలోనే చెల్లింపులు జరగడంతో రైతులు ఆనంద పడుతున్నారని తెలిపారు. మిల్లర్స్ ధాన్యం కొనుగోలు ద్వారా రవాణా చేసిన ధాన్యానికి దిగుమతి చేసుకొని త్వరిత గతిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మద్దతు ధరతో కొనుగోలు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. అహర్నిశలు కాయకష్టం చేసి, ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగేలా.. అదే విధంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓఎంపిఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి.. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారని తెలిపారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా 17వ తేది వరకు 1,37,673 కుటుంబాలకు సర్వే నిర్వహించామని తెలిపారు. 62.93% శాతంగా నమోదు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కౌడిపల్లి తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సమగ్ర కుటుంబ సర్వే ఎనిమరేటర్లు, మిల్లర్స్ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

కటింగ్ బ్లేడుతో హార్వెస్టర్లు రోడ్లపైకి రావద్దు

- ఎస్సై శివానందం



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని ఖరీఫ్ సీజన్లో వరి కోతలు కటింగ్ చేయడానికి హార్వెస్టర్లను ఉపయోగించే రైతులకు ఎస్ఐ శివానందం పలు సూచనలు చేశారు. వాహనదారులు వరి పంటలను కటింగ్ చేసే హార్వెస్టర్ వరి కటింగ్ బ్లేడును తీసేయకుండా రోడ్లపైకి రావడంతో ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని తెలిపారు. సోమవారం రోడ్డుపై ప్రయాణిస్తున్న హార్వెస్టర్లు పోలీసులు పట్టుకొని ఎంవి యాక్ట్ కింద కేసు నమోదు చేశామని తెలుపారు. హార్వెస్టర్ వాహనదారులు దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో వరి కటింగ్ బ్లేడును తీసేయాలని సూచించారు. వరి పంట కోత సమయంలో మాత్రమే వరి కటింగ్ బ్లేడును ఉపయోగించాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు హార్వెస్టర్లు ప్రయాణిస్తున్న సమయంలో జాగ్రత్తగా, దూరంగా ప్రయాణించాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుడు శంకరయ్య మృతదేహానికి నివాళులు

- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చేరుకొని శంకరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శంకరయ్య చనిపోవడం పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొని పార్టీకి చురుకైన కార్యకర్తగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు. సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, నస్కల్ మాజీ సర్పంచ్ విజయ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు.యాదగిరి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు దుబ్బరాజ గౌడ్, అంజా గౌడ్, ఎల్లం, దుర్గయ్య, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బకాయిలను ప్రభుత్వము వెంటనే విడుదల చేయాలి

- జిల్లా (ఎస్ఎఫ్ఐ)కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో కలెక్టర్ మను చౌదరి వినతి పత్రం ఇచ్చారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల గిరిజన పిల్లలు 6 వేలమంది చదువుకుంటున్నారని ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రెండేండ్లుగా రూ.175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే విధంగా ఉందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారని ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నారని ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందిచి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుంచి బకాయి పడ్డ రూ.175 కోట్ల చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీరికి తక్షణమే న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాడూరి భరత్, బత్తుల అభిషేక్ భాను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాల ప్రకారం సన్నధాన్యం సేకరణ



నవతెలంగాణ-నార్సింగి

ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం సన్న వడ్లను కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి అన్నారు. వానాకాలం పంటలో మండల వ్యాప్తంగా 5970 ఎకరాలలో వరి పంట వేయడం జరిగిందని, అందులో 513 ఎకరాలలో సన్న వడ్లు సాగు చేశారని తెలిపారు. వరి ధాన్యం సేకరణకు మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 7, సహకార సంఘం ఆధ్వర్యంలో 4, మంజీర ఎఫ్.పీ.సీ ఆధ్వర్యంలో 1 మొత్తం 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం సన్న రకం వడ్లకు రూ.500ల బోనస్ ఇస్తున్నామని, అందుకు ప్రభుత్వం కొన్ని నాణ్యతా ప్రమాణాలు నిర్దేశించిందన్నారు. సన్న వడ్ల లోని పొల్లును ప్యాడి క్లీనర్ ద్వారా తొలగిం చాలని, గింజ పొడువు 6 ఎంఎం వెడల్పు 2 ఎంఎం ఉండాలని, దానిని క్యాలిపర్ మీటర్ తో కొలుస్తారని, గింజ తగిన పరిణామం ఉంటే సన్న వరి క్రింద కొనుగోలు చేస్తామని వివరించారు. బోనస్ పొందాలనుకునే రైతులు నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యాదగిరి కోరారు.

క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

- ఆర్డీవో జయచంద్ర రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

క్రీడల వల్ల ప్రతి మనిషి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటాడని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల గ్రౌండ్లో గత మూడు రోజులుగా జరుగుతున్న అండర్ 14 బాల బాలికల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. పోటీల ముగింపు రోజైన సోమవారం వాసవి క్లబ్ జోన్ చైర్మన్ అయిత పరంజ్యోతి, తహశీల్దార్ నారాయణతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు ఆర్‌డీఓ బహుమతులు ప్రధానం చేశారు. క్రీడాలను ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ జోన్ చైర్మన్, ప్రజా సేవకుడు అయిత పరంజ్యోతిని ఆర్‌డీఓ అభినందించారు. బాలుర విభాగం లో ఖమ్మం జిల్లా జట్టు మొదటి స్థానం సాధించగా రంగారెడ్డి జిల్లా రెండవ స్థానం, వరంగల్ జిల్లా మూడో స్థానం సాధించింది. బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా మొదటి స్థానం సాధించగా, మెదక్ బాలికల జట్టు రెండవ స్థానం, ఆదిలాబాద్ జిల్లా జట్టు మూడో స్థానం సాధించింది. ఉమ్మడి పది జిల్లాల నుండి 120 మంది బాలికలు 120 మంది బాలురు పాల్గొనగా 16 మంది రిఫరీలు.అలాగే వివిధ జిల్లాల నుండి కోచ్ మేనేజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మాటలు, ఆలోచన, పొదుపు లేనివాడు దేశాద్రోహితో సమానమన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యస్. జి.ఎఫ్ సెక్రటరీ రమేష్, తహశీల్దార్ నారాయణ, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పరంజ్యోతి, కార్యదర్శి రవీంద్ర చారి,స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, జిల్లా పి.ఈ.టి ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, మాజీ యస్.జి.ఎఫ్ కార్యదర్శి కిషోర్, అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్,ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,రాష్ట్ర వాలీబాల్ రిఫరీస్ బోర్డు కన్వీనర్ రవీందర్ రెడ్డి,రాష్ట్ర వాలీబాల్ అబ్జర్వర్లు సాయినాథ్,శ్రీనివాస్, వివిధ జిల్లాల పి.డిలు పి.ఈ.టీలు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం కొనుగోలు

- మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈ నెల 19వ తేది నుంచి సన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్టు మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు . సోమవారం మండలంలోని పోతారం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన సన్న వరి ధాన్యంను మిషన్ ద్వారా వ్యవసాయ శాఖ ఏఈఓ నరేందర్ రెడ్డి చెక్ చేశారు.. రైతులు సన్నధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని సూచించారు.. సన్నధాన్యంకు ప్రభుత్వం నుంచి రూ.500ల బోనస్ కూడా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సూచించారు.

ఎన్యుమరేటర్ సుకన్యను సన్మానించిన ఆర్డీవో

- నిర్ణీత సమయానికంటే ముందే సర్వే పూర్తిచేసిన సుకన్య
- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

నిర్ణీత సమయానికంటే ముందే సమగ్ర కుటుంబ సర్వేను పూర్తిచేసిన ఎన్యుమరేటర్ సుకన్యను తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి సన్మానించారు.మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో విధులు నిర్వర్తిస్తూ, ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత సమయానికంటే ముందే అంగన్వాడి టీచర్, సర్వే ఎన్యుమరేటర్ బి.సుకన్య 100శాతం సర్వే పూర్తి చేసి ఫారాలను అధికారులకు అప్పగించారు. ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిలు సోమవారం సుకన్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. పురపాలిక పరిధిలో ఇప్పటి వరకు 80.24శాతం సర్వే పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. ఇతర ఎన్యుమరేటర్‌లు బి.సుకన్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం డేటా ఎంట్రీకి కావలసిన సౌకర్యాలను ఆర్డిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్, ఏఈఈ అనురాధ ఐఎన్సిపిడి, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు వేగవంతం చేయాలి

-సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్ +

బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేశ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం నుంచి రామంచ వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు రూ.3 కోట్లు మంజూరైన రోడ్డు విస్తరణ పనులు మాత్రం నామమాత్రంగా మొరంపోసి రోడ్డు కిరువైపులా గుంతలు తీసి వదిలేశారు. రాత్రిపూట పొలాల దగ్గరకు వెళ్లే రైతులు మరి ఈ దారిలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కలెక్టర్ దీనిపైన సానుకూలంగా స్పందించి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరిస్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్, సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ పంగబాబు , అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కుచనపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు విడుదల

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మండలంలోని కుచనపల్లి గ్రామ అభివృద్ధికి రూ.36 లక్షలు నిధులు కేటాయించి పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు అన్నారు. సోమవారం గ్రామంలో రూ.18 లక్షలతో వాటర్ ట్యాంకు రూ.18 లక్షలతో పైపులైను కోసం భూమి పూజ చేశారు. నిధుల మంజూరు పై హుస్నాబాద్ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఇ రుహిన, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి రాజు, మడప యాదవ రెడ్డి, మడప పెద్దిరెడ్డి, నీరటి సాయిలు, చెప్యాల శీను, ఇంద్రాల స్వామి, గ్రామ కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా సెక్టోరియల్ అధికారి



నవతెలంగాణ-రాయపోల్

దౌల్తాబాద్ మండలంలోని పలు పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారని జిల్లా సెక్టోరియల్ అధికారి నర్సింలు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్ పూర్, ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల రిజిస్టర్‌లో రికార్డులు పొందుపరచడం అదేవిధంగా ఆన్లైన్‌లో ప్రతి విద్యార్థి సమాచారం పొందుపరచడం, అత్యంత కీలకమైనదని సూచించారు. అదేవిధంగా బాలుర పాఠశాలలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి అపార్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. అపార్ కార్డ్ జనరేట్ చేయడానికి విద్యార్థుల సమాచారం ఖచ్చితంగా ఎటువంటి తప్పులు లేకుండా పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, అఫ్జల్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు బాసిత్, దుర్గాప్రసాద్, సీఆర్పీలు, ఎంఆర్పీ సిబ్బంది,పాల్గొన్నారు.

20న న్యాయవాదులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో సిద్దిపేట కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల వ్యాసరచన పోటీకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేసినట్లు కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు ఆత్మ రాములు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుందని, పోటీలో పాల్గొన దలిచిన న్యాయవాదులు తేది 20న సాయంత్రం 5 గంటలలోగా రాసి, పీడీఎఫ్ ద్వారా ఈమెయిల్ పంపించాలని, అలా పంపించిన వారికి బహుమతుల ప్రధానం తేది 24న ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా లీగల్ సెల్ నాయకులు జీవనరెడ్డి, బైరి ప్రవీణ్ కుమార్, కనకయ్య, రామకృష్ణ, రాజు, రాజ్ కుమార్, సూర్యకల, గౌస్, ప్రశాంత్, జనార్ధన్ రెడ్డి, రమేష్, జీపీ హరిహర రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

24న సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ

- అందరూ ఆహ్వానితులే



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో సంతోష్ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ ఈనెల 24న పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విగ్రహ ఏర్పాటుకు స్థానికులు చాలామంది ముందుకొచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆవిష్కరణకు అతిథులంటూ ఎవరూ లేరని అందరూ ఆహ్వానితులే అంటూ సోషల్ మీడియాలో నిర్వాహకులు ప్రచారం చేస్తున్నారు. అందరం కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని అదే మాదిరిగా విగ్రహాన్ని ప్రారంభం కూడా అందరం కలిసి చేసుకోవాలని సోషల్ మీడియా వేదికగా చర్చ ప్రారంభించారు. ఆదివారం విగ్రహావిష్కరణ ఉంటున్న నేపథ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సుభాష్ చంద్రబోస్ అభిమానులు భారీగా కదిలి రావాలని, కదం తొక్కాలని పిలుపునిస్తున్నారు. యువత బలంగా ముందు ఉండి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతుంది.

విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బరుపేట్ భూంపల్లి మండలం భూంపల్లి గ్రామ విశ్వకర్మ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడిగా వడ్ల గణేష్ చారి, ఉపాధ్యక్షుడు కమ్మరి నాగరాజు, కోశాధికారి వడ్ల గోవర్ధన్ చారి, ప్రధానకార్యదర్శి వడ్ల బాలచారిలను, నూతనంగా ఎన్నుకున్నారు.

5వ వార్డ్‌లోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ఐదవ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారని 5వ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. సోమవారం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, తల్లులకు గుడ్లు, బాలామృతం అందించినట్లు తెలిపారు. పిల్లల ఎదుగుదలకు వారికి పెట్టే పోషక పదార్థాల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయం ఐదవ రోజు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ దాసరి రాజు, కే రాజులు తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకొని అక్షర జిజ్ఞాసను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ పోటీలలో 50 మంది విద్యార్థులకు పైగా పాల్గొన్నట్లు తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది ముజాఫర్, సాయి, పాఠశాల ఉపాధ్యాయు లు, పాఠకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ 5 వేల విరాళం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలోని మహా లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం హుస్నాబాద్‌కు చెందిన ఓదెల శ్రీనివాస్ సోమవారం మాజీ సర్పంచ్ తొడేటి రమేష్‌కు రూ 5 వేలను అందించారు. ఆలయ నిర్మాణం కోసం సహకరించిన శ్రీనివాస్‌కు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుక్స్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ- గజ్వేల్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బుక్స్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియన్ తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు ఎగ్జిబిషన్ను తిలకించినట్లు ఆమె తెలిపారు. గ్రంథాలయంలో ఉన్న బుక్స్ చదవాలని మనోవికాసానికి పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ డాక్టర్ ఆవులపాటి వేణు, శోభ రాణి, బాలచంద్రం, సుజాత, రమణారెడ్డి, సరోజ, సుమలత, జ్యోతి, భావన తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సన్మానం చేసిన నైపుణ్య ఆర్గనైజేషన్



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా వచ్చిన శారదను నైపుణ్య ఆర్గనైజేషన్ యువజన విభాగం ఘనంగా సన్మానించారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పసులకాడి రమేశ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. గత 15 సంవత్సరాల క్రితం (వృక్ష శాస్త్రం) బోధించిన అధ్యాపకురాలు తిరిగి మా కళాశాలకే ప్రిన్సిపాల్‌గా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల కాన్వాయ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో సోమవారం జాలిగామ బైపాస్ రోడ్డులో ఒకేసారి కుక్కల కాన్వాయ్‌గా కనిపించింది. ఒకేసారి 20 కుక్కలు పైగా రోడ్డుపై పోవడంతో అక్కడ ప్రయాణిస్తున్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పట్టణంలోని పలు వార్డుల నుంచి కుక్కలు బైపాస్ రోడ్డుకు చేరుకొని హల్చల్ సృష్టించాయి. ఈ ఫోటో సోషల్ మీడియాలో హల్చల్ అవుతుంది. దాదాపు 20 కుక్కలకు పైగా ఫోటోకు చిక్కగా మరి కొన్ని కుక్కలు ముందుకు వెళ్లిపోయాయి. జాలిగామా బైపాస్ రోడ్డు పొడవునా కుక్కలే చేరాయి.

మత్స్యకారుల దినోత్సవాన్ని ఊరురా నిర్వహించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఈ నెల 21న ఉమ్మడి హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలోని మత్స్యకారులు ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ కోరారు. గ్రామాలలో అధ్యక్షులు, కమిటీసభ్యులు కలిసి పార్టీలకతంగా కుంకుమ, పసుపు జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని కోరారు.

కార్తీకమాసంకు మించిన మాసం మరొకటి లేదు



నవతెలంగాణ- గజ్వేల్

కార్తీకమాసం సోమవారం సందర్భంగా అద్దాల మందిరం వద్ద శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రామకోటి రామరాజు దంపతులు మహా శివునికి పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ శివునికి ఇష్టమైన కార్తీకమాసంలో చేసేటటువంటి పూజలు, అభిషేకాలు, యజ్ఞాలు మనకు కోటి పుణ్యాల ఫలితాన్ని ఇస్తాయన్నారు. సమయం దొరికినప్పుడల్లా ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పఠించి మహా శివుని సేవలో గడపాలన్నారు.

రైస్ మిల్‌లోకి వరి ధాన్యం తరలింపు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం జేపీ తాండా గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో నేటి వరకు ఆరు వేల బ్యాగులను రైతుల నుంచి సేకరించి రైస్ మిల్ లోకి తరలించినట్లు తాజా, మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ పేర్కొన్నారు. పాలమాకుల సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమాకుల సొసైటీ చైర్మెన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తరుచూ సందర్శించడం జరుగుతుందన్నారు. కుటుంబ సమగ్ర సర్వే వివరాలు కుటుంబం సభ్యుల నిర్ణయం మేరకు సమాచారం తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు.

ఎర్ర జెండా పోరాట ఫలితంగానే ప్రజలకు హక్కులు సిద్ధించాయి

- సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి





నవతెలంగాణ-మద్దూరు

నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా పోరాట ఫలితంగానే ప్రజలకు హక్కులు సిద్ధించాయని, ఆ ఫలితాలు ప్రజలకు దక్కాయని సీపీఐఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం దూల్మిట్ట మండల సీపీఐఎం 2వ మహాసభలు పోతిరెడ్డి రాజు, చొప్పరి ప్రసాద్‌ల అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్ర జెండా పుట్టిన నాటి నుంచి నేటి వరకు పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే ప్రజలకు అనేక హక్కులు వచ్చాయని వాటి ఫలితంగానే నేడు ఈ స్వేచ్ఛ వాయువులు ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. నాడు బ్రిటిష్ పాలనలో కార్మిక చట్టాలు ప్రజలకు హక్కుల కోసం పోరాడిందని, దేశ స్వాతంత్రం కోసం పోరాడి ఎందరో ఎర్రజెండా నాయకులు త్యాగం చేశారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో త్వరలో భూస్వాములు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి 4500 మంది ఎర్రజెండా బిడ్డలు నేలకొరిగారని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని పేద ప్రజలకు కష్టజీవులకు ఏ కష్టం వచ్చినా పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేయడం ద్వారానే ప్రజలకు అనేక హక్కులు చట్టాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. ఎర్ర జెండా పోరాట చరిత్ర ఏ పార్టీకి లేదని నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క పార్టీ కూడా పేదలకు జానెడు జాగా కూడా పంచిన చరిత్ర లేదని, అది కేవలం ఎర్రజెండా ఘనచరిత్రనే తప్ప ఇంకోటి కాదన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బిజెపి రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నాడు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తన అధికార బలంతో రద్దుచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులకు లాభం చేసే 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. వీటి ఫలితంగా లక్షలాదిమంది కార్మికులకు కనీస వేతనాలకు దూరమైనారన్నారు. ఎనిమిది గంటల పని దినం పోయి 10, 12 గంటల పనిచేసుకునే వెసులుబాటును పెట్టుబడుదారులకు పారిశ్రామికవేత్తలకు కల్పించారని, వీటి ఫలితంగా కార్మికుల శ్రమ దోపిడి జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారు చౌకగా పెట్టుబడిదారులకి అప్పజెప్పారన్నారు. నాటి స్వాతంత్ర పోరాటంలో ఎలాంటి సంబంధం లేని బీజేపీ నేడు స్వాతంత్ర పోరాట యోధులను తమ వారసులని చెప్పుకోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నాడు దేశానికి సంపూర్ణ స్వాతంత్ర సిద్ధించాలని కొట్లాడింది కమ్యూనిస్టులే, తెలంగాణ ప్రాంతంలో నైజాం రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేసి వెట్టిచాకిరి పోవాలని పోరాటం చేసింది కమ్యూనిస్టులేనన్నారు. దున్నే వాడికి భూమి రావాలని పోరాటం చేసి 4500 మంది అమరులు రక్త తర్పణతో పదివేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర ఎర్ర జెండాకు మాత్రమే ఉందన్నారు. అలాంటి ఎర్రజెండా అజరామముగా ఎగురుతూనే ఉంటుందన్నారు. సమస్యలు ఉన్నంత కాలంఎర్రజెండా తన పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రజలకు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడానికి హక్కులు కల్పిస్తుందన్నారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, మండల నాయకులు సత్యనారాయణ, బావు ప్రభాకర్, మల్లం మొగిలి, తీగుళ్ల కనకయ్య, బుసనమైన రాజు, చిలివేరు మహేష్, పోతరాజు రాజేందర్, కొలిపాక కనకయ్య, కొలిపాక బాలయ్య, మ్యక యాదగిరి, శ్రీరాముల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శిగా బండకింది అరుణ్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

సీపీఐ(ఎం)చేర్యాల మండల 8వ మహాసభను శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల కార్యదర్శిగా బండ కింది అరుణ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండకింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులుగా కొంగరి వెంకట మావో, గొర్రె శ్రీనివాస్, నాగపురి కనుకయ్య, రేపాక కుమార్, స్వర్గం శ్రీకాంత్, దర్శనం రమేష్, ఎండి కరీం, దొండకాయల సంపత్, మోకు ఇంద్రం, సూర్న తిరుపతిలను మొత్తం 13 మందితో కమిటీ ఎన్నికైందని తెలిపారు. ఈ మహాసభ పలు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించి కోల్పోయిన చేర్యాల నియోజకవర్గం పునరుద్ధరించాలని, గ్రామాల్లో కోతుల బెడదను అరికట్టాలని, గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు స్థానిక సమస్యలు పరిష్కరించాలని, మండలంలోని వివిధ గ్రామాలకు లింకుగా ఉన్న రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని, చేర్యాల పశువుల అంగడి పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు, ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని, ప్రమాద బీమా, విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని, యువతకు ఉపాధి కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, వృత్తిదారులకు వృత్తి రక్షణ కల్పించి ఆదుకోవాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి నాణ్యమైన ఎరువులు పురుగుల మందులు అందించాలని, నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని, గ్రామాల్లో పేరుకపోయిన స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, చేర్యాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని నియమించి అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించే విధంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో పోరాటాలను రూపొందించుకొని ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని తెలిపారు.

సర్వే చేస్తున్న ఉపాధ్యాయులను వేధించ వద్దు



నవతెలంగాణ-కొండపాక

సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులను కింది స్థాయి అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చిట్యాల విజయేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు రామస్వామి పేర్కొన్నారు. సోమవారం సమస్యల సేకరణ, సభ్యత్వ క్యాంపెన్‌లో భాగంగా కొండపాక మండలంలోని దుద్దెడ, బందారం, అంకిరెడ్డిపల్లి, మర్పడగ, ఖమ్మం పల్లి, సిరిసినగండ్ల, కొండపాక బాలికల, బాలుర ప్రభుత్వ పాఠశాల, కేజీబీవీ, తిమ్మారెడ్డిపల్లి ఉన్నత, ప్రాథమిక తదితర పాఠశాలలను సందర్శించి దుద్దెడలో మాట్లాడారు. ఎన్యుమరేటర్లను రోజువారి టార్గెట్ పూర్తి చేయకపోతే షోకాస్ నోటీసులు జారీ చేస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఒక్కొక్క ఎనిమినేటర్‌కు దాదాపు 150 కుటుంబాలకు పైగా కేటాయించడం వలన అనుకున్న సమయంలో పూర్తి కావడం లేదని మరో పది రోజులు పొడిగించాలని అధికారులను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని వినడాలని, రావలసిన నాలుగు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఉపాధ్యాయ, ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య కృష్ణ, రాములు, కొండపాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, కనకయ్య కుకునూరు పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రం అంజయ్య శంకర్, యాదయ్య పాల్గొన్నారు.


బీసీల వాటా కోసం రాజ్యాంగ సవరణ చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

70 ఏళ్ల స్వతంత్ర దేశంలో బీసీలకు రాజ్యాధికారంలో పూర్తిస్థాయి మాట దక్కలేదని బీసీ సంక్షేమ సంఘం గజ్వేల్ మండలం అధ్యక్షుడు వల్లపు నర్సింలు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు 120 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయన్నారు. కానీ బీసీల వాట కోసం ఒక్కసారి రాజ్యాంగం సవరణ జరగలేదన్నారు. దేశ జనగణలలో కుల గణనా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న రవీంద్రభారతిలో బీసీల సమరభేరి నిర్వహిస్తున్నట్లు ఆర్ కృష్ణయ్య తెలిపారన్నారు. బీసీల సమరభేరి పోస్టర్ ఆయన ఆవిష్కరించారని గుర్తుకు చేశారు. బీసీలు కనిపించని దోపిడీ వివక్ష అణిచివేతకు గురవుతున్నారన్నారు. బీసీల రాజ్యాధికారి కోసం శాంతియుత పోరాటాలకు బీసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఒక తరం పోరాడితే భవిష్యత్తులో తరాలు బాగుపడతాయన్నారు. రాజ్యాంగాన్ని సవరణ చేసి పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలన్నారు. చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవీంద్ర భారతిలో జరిగే బీసీల సమరభేరి కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా బీసీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలమైన శ్రీనివాస్ యాదవ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సలేంద్రి శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి మెదక్ జిల్లా మున్నూరు కాపు దేశెట్టి యాదగిరి, గజ్వేల్ ఫ్రంట్ ఇన్చార్జి వెంకటాచారి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా ముత్యాల బుచ్చి రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యకులు తుంకుంట నర్సారెడ్డి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ముత్యాల బుచ్చి రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యత అప్పజెప్పిన జిల్లా అధ్యకులు నర్సా రెడ్డికి, ఇందుకు సహకరించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

మహిళా సంఘాల అభ్యున్నతియే లక్ష్యం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మహిళా సంఘాల అభ్యున్నతియే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీఎం డాకాయ్య అన్నారు. అర్హులైన మహిళలను మహిళ సంఘాల్లో చేర్పించాలని సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వివోఏలకు మహిళా సంఘాల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. మహిళా సంఘాల్లో ప్రతి మహిళను చేర్పించే విధంగా చూడాలన్నారు. ప్రతి ఇంటికి మహిళా సంఘాల సభ్యులు వెళ్లి 18 సంవత్సరాల నుండి 58 సంవత్సరాల్లో అర్హులైన మహిళలను మహిళా సంఘాల్లో చేర్పించాలని సూచించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం లోన్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారాలు చేసుకోవడానికి సైతం ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నూతనంగా గ్రామ మహిళా సంఘంలో చేర్చుకునే వారిని బొట్టుపెట్టి సంఘంలోకి ఆహ్వానించాలని వివోఏలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు వైకుంఠం, శ్రీనివాస్, ప్రభాకర్, మణెమ్మ , అధ్యక్షురాలు ప్రశాంతి అశ్విని గౌతమి సుకన్యతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వివోఏలు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చడంతో పర్యావరణానికి హాని





నవతెలంగాణ-కొండపాక

వరి కొయ్యలను కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ అన్నారు. కొండపాక మండలం దర్గా గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. కొంతమంది రైతులు వరి పంట కోసిన తర్వాత అవగాహన లోపంతో వరి కొయ్యలను పొలంలో కాలుస్తున్నారని, ఇలా కాల్చడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి హాని జరుగుతుందన్నారు. ముఖ్యంగా భూమిలోని నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు మొక్కలకు అందకుండా పోతాయన్నారు. భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూమి సమతుల్యం కోల్పోయి పంటలకు అవసరమైన లవణాలు లభించక భూమి సారాన్ని కోల్పోతుందని తెలిపారు. అలాగే భూమి నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం తగ్గిపోయి పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

భూమిలో కలియ దున్నడం వలన ప్రయోజనాలు

ఎకరానికి 50కిలోల సింగిల్ సూపర్ ఫాస్ట్ 15కిలోల యూరియాతో కలిపి దుక్కిలో చల్లుకొని నీరు పెట్టి రోటవేటర్ సహాయంతో దున్నుకుంటే 20 నుంచి 30 రోజుల్లో పంట అవశేషాలు కుళ్ళి సేంద్రీయ కార్బన్ శాతం పెరగడమే కాకుండా నత్రజని, పాస్ఫరసు అదనంగా అందడం వలన డీఏపీ వాడకం తగ్గడంతో పాటు పెట్టుబడి తగ్గుతుందన్నారు. భూమిలోని సూక్ష్మజీవులు పెరిగి మొక్కలకు రసాయనిక ఎరువులు అందే విధంగా మార్చడా నికి తోడ్పడతాయని, ఇలా కలియ దున్నడం ద్వారా భూమి సమతుల్యం కాపాడుకుంటూ పంటల దిగుబడి పెంచుకోవడం చేయవచ్చన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గించి పర్యావరణాన్ని కాపాడవచ్చునని సూచించారు. వీరి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామ రైతు వేదికలో వరి కొయ్యకాళ్లను కాల్చడం వల్ల జరిగే నష్టం. ఆయిల్ పామ్ సాగుపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ మాట్లాడుతూ వరి పంట కోసిన తర్వాత రైతులు చాలామంది వరి మొదళ్ళను (కొయ్యలను) కాలబెడుతున్నారని ఇది చాల పెద్ద తప్పిదమన్నారు. ఇలా వరి మొదళ్లను కాలబెట్టడం వలన భూమిలో ఉండే వివిధ రకాల కోట్లానుకోట్ల సూక్ష్మజీవులు, కాలిపోయి నశించబడతాయన్నారు.

సూక్ష్మజీవులు వలన కలిగే లాభాలు భూమిని సారవంతం చేయుటలో

మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో మొక్కల వ్యర్థాలు సేంద్రియ పదార్థాలు భూమిలో ఇంకుటకు భూమిలో ఉదజని సూచిక తటస్థంగా ఉంచి అన్ని రకాల పంటలు పండుటకు, భూమిని గుల్లగా మార్చి నీరు, గాలి పట్టి ఉంచి మొక్కలకు అందించుటకు మనం రసాయన ఎరువులు భూమిలో వేసినప్పుడు, మొక్క తీసుకునే రూపంలో మార్చుటకు ఈ సూక్ష్మజీవులు తోడ్పడతూ, నేలలు చౌడు భూములు కాకుండా ఈ సూక్ష్మజీవులు కాపాడుట, ఒకసారి వరి పొలాన్ని కాలబెడితే, వ్యవసాయం పాతిక సంవత్సరాలు వెనుక పోతుందని, మనం ఇట్లాగే వరి మొదలు(కొయ్యలు) కాల్చుకుంటే చివర వరి పంటలు పండించరాకుండా నేల నిస్సారమైపోతుందని, ఇంత మంచి చేసే సూక్ష్మజీవులను, కాల బెట్టుకొని చంపవద్దని తెలియజేశారు. వరి కోసిన తర్వాత సింగిల్ సూపర్ పాస్పేట్ నేలలో వేయాలని దాని వలన వరి కోయలు త్వరగా కుళ్ళి ఎరువుగా తయారవుతాయన్నారు. అదే విధంగా రైతులు ఒకే రకమైన పంటలు పండించే బదులు పంట మార్పిడి చేస్తూ వాణిజ్య పంటలు పండిస్తూ ఉత్పత్తి పెంచుకొని లాభాలు పొందాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు అధిక ఆదాయం పొందవచ్చుని, దేశవ్యాప్తంగా ఆయిల్ ఫామ్ పంటకు భారీ డిమాండ్ ఉందని, ఆయిల్ పామ్ గెలలకు ప్రస్తుత మార్కెట్లో టన్నుకు రూ.19 వేల ధర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

రైతులు వరి పంట కోసిన తర్వాత మరి కొయ్యలు కాల్చొద్దని దూల్మిట్ట ఏవో అఫ్రోజ్ కోరారు. రైతులు వరికోసిన వెంటనే పొలంలో ఉన్న వరి కొయ్యలను కాల్చొద్దని ఆయన కోరారు. వరి కొయ్యలు కాలబెడితే భూసారంలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోతాయని ఆయన వరి కొయ్యలను కాల్చకుండా ప్రత్యామ్నాయంగా 2కేజీ ప్రోపెల్ మందును ఇసుకలో కలిపి వెదజల్లుకోవాలని ఆయన సూచించారు.

మధుకు టీచర్ ఇన్స్పిరేషన్ పురస్కారం అవార్డు



నవతెలంగాణ-మర్కుక్

బీఎంబీర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కరా ఆడిటోరియంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి టీచర్స్ ఇన్స్పిరేషన్ అవార్డ్స్ 2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ పట్నం.కమల మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ అవార్డు ప్రధానోత్సవంలో మండల పరిధిలోని శివా వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠ శాల ఉపాధ్యాయులు మధు అవార్డును అందుకున్నారు. రాష్ట్ర స్థాయి 2024 టీచర్ ఇన్స్పిరేషన్ పురస్కారానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ వైస్ చైర్మన్ ఉమేష్ కుమార్, రోబోటిక్ సీఈఓ మనీష్ జిందాల్ ఉపాధ్యాయుడు మధుకు అవార్డును అందజేశారు. పాఠశాల నిర్వహణ వినూత్న బోధన, సామాజిక సేవలకుగాను ఈ పురస్కారాన్ని ఉపాధ్యాయులు మధు అందజేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల పీఆర్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శ్రీనివాస రావు, తుమ్మ కుమార్‌లు మధుకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ చైర్మన్ ఉమేష్ కుమార్, వ్యాపారవేత్త మునిష్ జిందాల్, డా.సాహిత్యవల్లి, నక్క శ్రీనివాస్, పట్నం సుజాత, తదితరులున్నారు.

చేతిరాత మార్చండి... మీ జీవితాన్ని మార్చుకోండి

- ఎజాజ్ అహ్మద్



నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు చిన్నతనం నుంచి తమ చేతిరాతపైన ఏకాగ్రత ఉంచాలని, అమూల్యమైన వ్యక్తితో వికాసం, లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, చేతిరాత నిపుణులు ఎజాజ్ అహ్మద్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంటలో విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ కూడా తెలుగు, హిందీ, ఆంగ్లము త్రి భాషల్లో కూడా అందమైన చేతిరాతను మార్చుకొని కేవలం 30 రోజుల్లో ఈ అద్భుతాన్ని సాధించవచ్చని తెలిపారు. సుమారు 160 మంది విద్యార్థులకు నిర్వహించిన వర్క్ షాప్‌లో విద్యార్థులకు కావలసిన చేతిరాత సామగ్రిని అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు 10 జీపీఎ సాధించడానికి చేతిరాత తప్పకుండా దోహదం చేస్తుందన్నారు. అధ్యంతం ఉల్లాసంగా సాగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట రాములు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు కేశవరెడ్డి, వెంకట్ నర్సింహా రెడ్డి, సుభాష్ చందర్, బ్రహ్మం, రాజి రెడ్డి, జయశ్రీ, పుష్పలత మణిమాల, విద్యార్థులు, తదితరులున్నారు.

నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండలం నగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరంధ రవీందర్ రెడ్డి కూతురి నిశ్చితార్థ వేడుకల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, తాజా మాజీ ఎంపీటీసీలు మంద చంద్ర సాగర్, అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 19 నవంబర్ 2024 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరిలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు రాగా, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లా అధికారులు ప్రజావాణి కి విధిగా హాజరుకావాలని అనుమతి లేనిదే గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెండో రోజు ప్రశాంతంగా గ్రూపు-3 పరీక్ష

నవతెలంగాణ- సిద్దిపేట



టీజీపీఎస్సీ గ్రూపు - 3 పేపర్ 3 పరీక్షకు 54.80 శాతం అభ్యర్థులు హాజరైనట్టు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన టిజిపిఎస్సి గ్రూపు -3 పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి, ఏమైనా సమస్యలు తలెత్తాయా అని అడిగి తెలుసుకొని, ఎలాంటి సమస్యలు రాకుండా పరీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా పరీక్ష జరిగిందని అన్నారు. 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13401 మంది అభ్యర్థులను కేటాయించగా 3వ పేపర్లో 54.80 శాతంతో 7349 మంది హాజరైనట్టు తెలిపారు.

ఖమ్మంపల్లి శివారులో పులి అడుగుల ఆనవాళ్లు

- భయాందోళనలో ప్రజలు
- అడుగులను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామ వ్యవసాయ బావుల వద్ద పులి అడుగుల ఆనవాళ్ల సోమవారం ఉదయం కనబడడంతో గ్రామస్తులు భయాందోళన కు గురయ్యారు. గ్రామానికి చెందిన పెద్ద సాయిగారి మల్లయ్య బర్రె పాలు పిండుకొని వస్తుండగా తొల్ల మల్లయ్య పొలం పక్కన సొసైటీ రోడ్డుపైన పులి అడుగుల ఆనవాళ్ల కనబడ్డాయి. వాటిని చూసి భయభ్రాంతులకు గురైన ఆయన గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇక్రముద్దీన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ తోపాటు సిబ్బంది చేరుకొని అడుగుల ఆనవాళ్లను పరిశీలించారు. కదలికలపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పొలాల దగ్గరికి వెళ్ళేటప్పుడు టార్చ్ లైట్లు దగ్గర ఉంచుకొని నలుగురైదుగురు కలిసి వెళ్లాలని, జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అవసరమైతే బోన్లు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అధికారులు జేర చూడరూ..!

- ప్రమాదపుటంచున డీటీఆర్..

నవతెలంగాణ-కోహెడ



విద్యుత్ అధికారులు విధుల్లో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారా? నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా?.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారడానికి నిదర్శనంగా మండల పరిధిలోని తీగలకుంట పల్లి గ్రామ ప్రధాన రోడ్డుపై ప్రమాదకరంగా మారిన డీటీఆర్ దర్శనమిస్తోంది. గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేస్తున్న డీటీఆర్ హరితహారంలో నాటిన మొక్కతో ప్రమాదపుటంచునా ఉంది. దీంతో తరుచు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి జేర చెట్టు కొమ్మలను తొలగించాలంటూ స్థానికులు, పలువురు కోరుతున్నారు.

ఎర్రవల్లి గ్రామంలో ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్‌లో రాంసాగర్ , లింగారెడ్డిపల్లి జట్లు మధ్య మ్యాచ్ సోమవారం నిర్వహించారు . ఈ మ్యాచ్‌లో రాంసాగర్ జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రమేష్ కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చేన్ రాజ్ కృష్ణ, శేఖర్ ,జగదీష్ , వివిధ గ్రామాల క్రీడాకారులు ,తదితరులున్నారు.

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి



నవతెలంగాణ-కొండపాక



విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేయాలని కుకునూరు పల్లి ఎంఈఓ బి సత్తయ్య అన్నారు. కుకునూరు పల్లి మండలంలోని ముద్దాపూర్, చిన్న కిష్టాపూర్, రామచంద్రపూర్ ప్రాథమిక పాఠశాలలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కనీస సామర్థ్యాలైన రాయడం, చదవడం, గణిత భావాలను పెంపొందించాలని సూచించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

సాహిత్య పురస్కారంకు ఎంపికైన అంజయ్య

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రసన్నభారతి సాహిత్యపురస్కారంకు తాను ఎంపిక కాడం సంతోషంగా ఉందని కవి బండి కాడి అంజయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వేము లక్ష్మీకాంతమ్మ స్మారక పురస్కారం -2023కు తాను రాసిన శ్రీ కాళికా శతకముకు పురస్కారం లభించింని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కవులు ఆయనను అభినందించారు.

పంట మొదళ్లను కాల్చ వద్దు

- ఏడిఏ బాబు నాయక్

నవతెలంగాణ-గజ్వేల్



పంట కోసిన తర్వాత మిగిలిన పంట మొదళ్లను రైతులు కాల్చుతున్నారని ఇలా చేస్తే తప్పిదమవుతుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు చాలామంది వరి పంట కోసిన తర్వాత వరి మొదళ్లను కాల పెడుతున్నారని ఆయన అన్నారు. వరి మొదలను కాలబెట్టడం వల్ల భూమిలో ఉండే వివిధ రకాల సూక్ష్మజీవులు కాలిపోయి నశించబడతాయన్నారు. భూమిని సారవంతం చేయడంలో తోడ్పాటు అందిస్తాయని ఆయన చెప్పారు.



మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థం అందించడంలో సూక్ష్మజీవులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అంతే కాకుండా మొక్కల వ్యర్థాలు సేంద్రియ పదార్థాలు భూమిలోనే కుల్లుటకు ఉపయోగపడతాయని గుర్తు చేశారు. భూమిని గుల్లగా మార్చి గాలిపట్టి ఉంచిన మొక్కలకు రసాయనం అందిస్తున్నాయన్నారు. నేలలు చౌడు భూములు కాకుండా సూక్ష్మజీవులు కాపాడుతాయన్నారు. పంటలపై చీడపీడలు రాకుండా కాపాడుతాయన్నారు. ఎకరానికి 100 ట్రాక్టర్ల డబ్బాల సేంద్రియ పదార్థాలు భూమిలో వేసినట్లు అవుతుందని ఆయన చెప్పారు. రైతులు వరిమొదళ్లను కాల్చకూడదన్నారు.

నూతన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్నిక

నవతెలంగాణ-బెజ్జంకి



నూతన సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా బొమ్మిడి సాయి కృష్ణ, సంగ ఎల్లయ్య, బండి చంద్రయ్య, బోనగిరి లింగం, ప్రభాకర్, మల్లేశం, తిరుపతి ఎన్నికయ్యారని మల్లారెడ్డి పేర్కొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో అధికార కాంగ్రెస్ నిర్లక్ష్యం వీడాలి

- కాంగ్రెస్ నాయకులతో జేసీసీ ఏర్పాటు కపట నాటకం
- కపట నాటకాలు ఆడుతున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి





నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో అధికార కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వీడాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంత నాలుగు మండలాలు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, చేర్యాల పట్టణంలోని 12 వార్డులు 53 గ్రామాలు, సుమారు రెండు లక్షల జనాభా గల చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ చేర్యాల రెవెన్యూ డివిజన్ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలన్నారు.

గత ఎనిమిది సంవత్సరాలుగా చేర్యాల ప్రజలు, చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని తమ పార్టీ అనేక ఉద్యమాలు చేపట్టి పోరాడుతున్నప్పటికీ గత ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల ప్రచార సభలో మేం అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీగా డివిజన్ పోరాటంలో సంఘీభావం తెలిపారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా, నియోజకవర్గ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు డివిజన్‌ను ప్రకటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఈ అంశాన్ని మభ్య పెట్టడం కోసమే ప్రతాప్ రెడ్డి చేర్యాల ప్రాంతంలో శిఖండిగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ నాయకులతో జేపీసీ ఏర్పాటు చేసి డివిజన్ కోసం పోరాటాలు చేద్దామని మిగతా పార్టీలు కలిసి రావాలని సిగ్గుమాలిన ప్రకటనలు చేయిస్తూ కపట నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. దీన్ని చేర్యాల ప్రాంత ప్రజలు, తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అధికార పార్టీ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని, లేనిపక్షంలో రెవెన్యూ డివిజన్ అంశాన్ని పక్కదోవ పట్టించే స్థానిక కాంగ్రెస్ నాయకులను ప్రజలే అడ్డుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఏర్పాటు చేసుకున్న జేపీసీని మూసి వేసుకొని సీఎం వద్దకు వెళ్లి రెవెన్యూ డివిజన్ ప్రాధాన్యతను, ప్రజల ఆకాంక్షను వివరించి డివిజన్ ప్రకటించేలా చేయాలని, లేని పక్షంలో చేర్యాల ప్రాంత ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి జేపీసీ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ డివిజన్ సాధించుకునేంతవరకు అలుపెరుగకుండా సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. పార్టీ నిర్వహించే పోరాటానికి ప్రజలు మద్దతు ఇస్తూ ఈ పోరాటాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, రేపాక కుమార్, మోకు ఇంద్రం, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, బాలస్వామి, చక్రపాణి, తాడూరి భరత్, తాడూరి ప్రశాంత్,పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, ఎర్ర బోసు అశోక్, హస్గర్, రంజిత్ రెడ్డి, నూర్ బి, ఎండి. ఎజాస్, గుండ్ర రవీందర్ గర్నపల్లి చంద్రం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- సీపీఐ (ఎం) గజ్వేల్ పట్టణం కార్యదర్శి వెంకటాచారి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ (ఎం) గజ్వేల్ పట్టణ కార్యదర్శి కే వెంకటాచారి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు సంగాపూర్ వద్ద పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక ఇంద్ర పార్క్ నుంచి కోట మైసమ్మ మీదుగా రైల్వే లైన్ వరకు రోడ్డు పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలో అనేక వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలు లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని ఆయన తెలిపారు. అన్ని చోట్ల సిసి రోడ్లలో మురికి కాలువలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అండర్ డ్రైనేజీ పనులు మార్గమధ్యంలో నిలిచిపోయినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మళ్ళీ సర్వే చేసి పేదలకు ఇవ్వాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు దక్కలేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రీ సర్వే చేయాలని ఇప్పటికే కలెక్టర్‌ను కోరామన్నారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇచ్చి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేయించాలని ఆయన కోరారు. రాత్రికి రాత్రే నిర్వాసితులను గజ్వేల్‌కు తరలించిన గత ప్రభుత్వం వసతులు లేని కాలనీ నిర్మించి అందులో ఉంచినట్లు ఆయన తెలిపారు.కనీసం స్మశాన వాటికలు కూడా లేవన్నారు. ప్రతి గ్రామానికి బస్టాండు, స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. మల్లన్న సాగర్‌కు ఉదయం సాయంత్రం అన్ని గ్రామాలు కలిసి విధంగా బస్సులు నడపాలని ఆయన కోరారు. ఇంకా రక్షిత మంచినీటి పథకాలు, స్కూల్ భవనాలు, రోడ్లు తదితర పనులు మిగిలి ఉన్నాయని వాటిని పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీతో పాటు 18 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షలు ప్లాటు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అది అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టి అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ మురికి కాలువలు పగిలిపోయినట్లు ఆయన చెప్పారు.

నేటి వరంగల్ సీఎం సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చేర్యాల



వరంగల్‌లో సోమవారం జరిగే సీఎం సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మురవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కోరారు. జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేర్యాల మండల, పట్టణ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల పాలన విముక్తి అయి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించడంలో ప్రజలకు అనుగుణంగా ఏర్పడిన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మహిళలకు 110 కోట్ల వడ్డీలేని డ్వాక్రా రుణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 వంట గ్యాస్, 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50,000 ఉద్యోగాలు ఇచ్చి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, ఆది శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, ముస్త్యాల యాదగిరి, కర్క సంతోష్ రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అందె నాని, ఏఎంసీ డైరెక్టర్ సింగపాక కుమార్, వజ్రోజు శంకరాచారి, ఎండి.జహురుద్దీన్, వెలుగల శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి, రాజయ్య, రాజేష్, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అహిల్యా బాయ్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాల కర పత్రం విడుదల

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ లో ఉన్న లోక మాత అహిల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బాలికల హాస్టల్లో సోమవారం కరపత్రం ఆవిష్కరించారు. సామాజిక సమరసత వేదిక గజ్వేల్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మామగారైన మలహర్ రావు ప్రోత్సాహంతో అహిల్యాబాయి యుద్ధ విద్య అభ్యసించిందన్నారు. ఇండోర్ మహారాణిగా పాలనా పగ్గాలు చేపట్టి స్వయం శక్తితో, ప్రతిభా పాటవాలతో అద్భుతమైన పాలన అందించిన ధీర వనిత అని కొనియాడారు. కేవలం రాజ్య పాలన, శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా అనేక రంగాల్లో ఆమె ప్రవేశపెట్టిన సంస్కరణలు ఆదర్శ ప్రాయమన్నారు. సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ అధ్యక్షుడు డా.మంద సాయి నాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వక్రీకరించి రాయబడిన చరిత్రను మనకు బోధించారనీ, దాని వల్ల అనేక మంది దేశభక్తుల చరిత్ర మరుగున పడిందని తెలిపారు. సామాజిక సమరసత వేదిక సభ్యులు కొండపర్తి భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-రాయపోల్



రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారని పాఠశాల పీడి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గజ్వేల్ బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా అండర్- 19 బాలుర వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన వారిలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటుకు భరత్ ఎంపికయ్యాడు. అనంతరం విద్యార్థి భరత్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ఈ నెల చివరి వారంలో నారాయణ్ పేట్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ -19 వాలీబాల్ పోటీలలో భరత్ పాల్గొంటారని పీడి గోవర్ధన్ రెడ్డి తెలిపాడు.

సమగ్ర సర్వే త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



సమగ్ర సర్వే త్వరగా పూర్తి చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక, కుల గణాంకాల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను తొందరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. సర్వేకు పట్టణ ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అధికారులకు అందించాలని కోరారు. దీని ద్వారా భవిష్యత్తులో అనేక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు. సూపర్వైజర్లకు ప్రజలు ఎలా సహకరిస్తున్నారని స్వయంగా పరిశీలించినట్లు ఆయన చెప్పారు. సర్వే సిబ్బంది సమయానికి ప్రతి ఇంటికి చేరుకొని ఇంటి వివరాలను సేకరించాలని ఆయన సూచించారు. సర్వేపరంగా వస్తున్న ఇబ్బందిగా కూడా ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అడిగి తెలుసుకుంటున్నామన్నారు.

నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్

నవతెలంగాణ-రాయపోల్





నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ కష్టసుఖాలలో అండగా ఉండి తోచిన సహాయం చేస్తూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన హమాలీ కార్మికుడు పంబాల రఘు,ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన ఉషనగళ్ళ రాములు, మంతూర్ గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన పడిగ నర్సింలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ ఖాసిం మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల కోసం తాను ఎన్నో సంవత్సరాల నుంచి అండగా ఉంటూ వారికి పలు రకాల ఆర్థిక సాయం అందించడం జరిగిందని గుర్తు చేశారు. పేద రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ పర్వీజ్ అహ్మద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూర్, బాగిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళలపై అత్యాచారాలను అరికట్టండి

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లాలో రోజు రోజుకు దళిత మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. సోమవారం ఆమె పట్టణంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని టి హెచ్ ఆర్ నగర్ కు చెందిన దళిత మహిళ కమ్మరి స్వప్నపై దాడి చేసిన మర్కుక్ మండలం ఏర్రవళ్ళి గ్రామానికి చెందిన ప్రియాంక, వర్గల్ మండల్ మాదారంకు చెందిన మైసని రేణుక అనుమానస్పద మరణాలకు కారకులైన నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సొమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు, పోలీస్ కమీషనర్ లకు వేర్వేరు గా కలిసి డిబిఎఫ్ అద్వర్యంలో వినతిపత్రాలను అందించినట్లు తెలిపారు. జిల్లాలో దళిత మహిళలపై అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వ యాంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. దళిత మహిళలపై అత్యాచారాలకు పాల్పడే నిందింతులను అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుండంతో నిందితులు మరింత రెచ్చిపొయి బాధితులను, సాక్షులను రాజీ చేసుకోవాలని బెదిరిస్తున్నారన్నారు. దళిత మహిళల ప్రాణ, మానాలను రక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయాలని, నష్టపరిహారం అందించటంలో జరుగుతున్న జాప్యాన్ని అందించటంలో నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు స్వప్న, డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

వరి కోయ్యలను కాల్చితే రైతుకు నష్టమే

నవతెలంగాణ-అక్కన్నపేట



వరి కొయ్యలను కాల్చడం వల్ల పంట పండించే రైతులకు నష్టమే కలుగుతుందని ఏఈఓలు చంద్రప్రకాష్, సింధుజ అన్నారు. సోమవారం వరికొయ్యలు కాలుస్తున్న రైతుల దగ్గరికి వెళ్లి దానివల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి మొదళ్లను కాలబెట్టడం వల్ల భూమిని సారవంతం చేసే కోట్ల సూక్ష్మజీవులు నశించిపోతాయన్నారు. అంతేకాకుండా భూమి లోపల ఉండే నీటి నిల్వ సామర్థ్యం కూడా తగ్గిపోయి, వీటిని కాల్చడం వల్ల వచ్చిన పొగ వల్ల వాతావరణం కూడా దెబ్బతింటుందని తెలియజేశారు. అంతేకాకుండా వరి కొయ్యలను కాల్చడం వల్ల నైట్రోజన్ పాస్ఫరస్ పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోయి, భవిష్యత్తులో పంటలకు అందుబాటులో ఉండవని అన్నారు. కాబట్టి రైతులు వరి కొయ్యలను కాల్చకుండా ఎకరాకు 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫెట్, అలాగే 15 కిలోల యూరియా చల్లి నీరు పెట్టి రోటవేటర్ ద్వారా ఉండాలని తెలిపారు. దీనివల్ల 20 నుంచి 25 రోజుల్లో వరి కొయ్యలు పూర్తిగా కుళ్ళిపోయి నేల సారవంతమై, పంటలు బాగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ మాట నిలుపుకో

- దివ్యాంగుల ఫించన్ 6 వేలకు పెంచండి
- ఎన్ పి ఆర్ డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ఇండియా) రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6 వేలకు పెంచాలని, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ రూ.4 వేల నుండి రూ.6 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయి 12 నెలలు కావస్తున్నా పింఛన్ పెంపుపై మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. ప్రతి నెలలో సరైన టైంలో ఫించన్ అందక, ఫించన్ పెరగక దివ్యంగులు కష్టాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు డిసెంబర్ 3 న జరగబోయే ప్రపంచ వికలాంగుల దినోత్సవం రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని వికలాంగుల రూ.6 వేల పెన్షన్ పెంపుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి ఇండియా నూతన జిల్లా అధ్యక్షులుగా జెరిపోతుల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిద్దిపేట జిల్లా ఇంచార్జిగా పర్స ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు నాగమల్ల శ్రీనివాస్, గూడూరి దుర్గయ్య, కాత్యం బాలకృష్ణ, మేకల అండాలు, యాదగిరి, సైన్యం యాదగిరి, అనిల్, బాను, రెడ్డబోయిన బాలరాజు, మంకిని లింగం, సాగర్, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కొండపాక: కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సత్యం తెలిపారు. బందారం, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఉదయం పది నుంచి ఒకటిన్నర ఒకటి వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.